ప్రజాశక్తి


గురువారం 30 మార్చి 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



గ్రామాలను చుట్టేస్తున్న డ్రోన్లు

- జిల్లాలో 414 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తి
- మిగిలింది 33 గ్రామాలే
- డిసెంబర్‌కు రీ సర్వే పూర్తి చేయడానికి కసరత్తు
- రెండో దశలో 60 గ్రామాలు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి


జగనన్న భూ హక్కు-శాశ్వత భూ రక్ష పథకంలో భాగంగా చేపట్టిన గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూమలు రీ సర్వే పక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. 2023 డిసెంబర్ చివరి నాటికి ఈ పథకం పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం భూముల రీ సర్వేకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. రీ సర్వేలో డ్రోన్ ఫ్లయింగ్ కీలకం. రెండు డ్రోన్లు చకచకా జిల్లాలోని అన్ని గ్రామాలను చుట్టేస్తున్నాయి. ఒక్కో డ్రోన్ రోజుకు 8 నుండి 10 చదరపు కిలోమీటర్లు పరిధిలో ఛాయా చిత్రాలను తీస్తున్నాయి. జిల్లాలోని మొత్తం 502 రెవెన్యూ గ్రామాల్లో మున్సిపాల్టీల్లో విలీన, ఎయిర్‌పోర్టు అథారిటీ పరిధిలో ఉన్న 17 గ్రామాలు మినహా 447 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉంది. ఇప్పటికి 414 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్‌ను పూర్తయింది. మరో 33 గ్రామాల్లో డ్రోన్ ఫ్ల చేయాల్సి ఉంది. 15 నుంచి 20 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

రీ స ర్వే వేగవంతం

గ్రామాల హద్దులు, రైతుల భూముల సరిహద్దుల ఛాయా చిత్రాలను డ్రోన్ ఫ్లయింగ్ ద్వారా చిత్రీకరిస్తారు. ఈ ఛాయా చిత్రాల ఆధారంగానే భూములకు సంబంధించిన ఆర్థో రిక్టిఫై ఇమేజ్(ఓఆర్ఐ) మ్యాప్‌లను తయారు చేస్తారు. మొదటి దశలో రీ సర్వే పూర్తయిన 100 గ్రామాలతోపాటు మరో 69 గ్రామాలకు ఓఆర్ఐ ఇమేజ్‌లు సిద్ధమయ్యాయి. వీటి ఆధారంగానే 60 గ్రామాలకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ (భూమి స్వభావం, యజమాని, విస్తీర్ణం) తదితర వివరాల నివేదికలను పూర్తి చేశారు. 17 గ్రామాల్లో గ్రౌండ్ వ్యాలిడేషన్ (భూ యజమాని డాక్యుమెంట్‌లు నిజ నిర్ధారణ) జరిగింది. 43 గ్రామాలకు సంబంధించి గ్రౌండ్ వ్యాల్యుడేషన్ జరుగుతోంది. రెండో దశలో రీ సర్వే జరుగుతున్న 60 గ్రామాలకు సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్, గ్రౌండ్ వాల్యుడేషన్, తుది ఆర్‌వో ఆర్ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరుకు పూర్తి చేయడానికి జిల్లా (మిగతా 6లో)

పది పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు

... వార్త 8లో



రంజాన్ వేళలు		
వారం		వేళలు
గురువారం	ఇఫ్తార్	6.38
శుక్రవారం	సహరి	4.54



సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

తాగునీటి సమస్యల్లేకుండా చూడాలి

స్థాయీసంఘ సమావేశాల్లో జడ్‌పి చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని, ముందస్తుగా చెరువులను నింపుకోవాలని కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో కృష్ణాజిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాలకు ఆమె అధ్యక్షత వహించారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక 2023-24 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాలను ప్రతిపాదించగా, సభ్యులు ఆమోదించారు. విద్య, వైద్య ఆరోగ్యం, గ్రామీణ నీటి సరఫరా, గృహనిర్మాణం, గ్రామీణాభివృద్ధి, జాతీయ ఉపాధిహామీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్. సాంఘిక సంక్షేమం, వ్యవసాయం, పశుసంవర్ధకం. స్త్రీ శిశు సంక్షేమం తదితర అంశాలపై చర్చించారు. కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల అధికారులు ఆయా శాఖల ప్రగతి నివేదికలను వివరించారు. తమ ప్రాంతాల్లోని సమస్యలను జెడ్పీటీసీ సభ్యులు లేవనెత్తారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఉప్పాల హారిక మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని, సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరారు. రానున్న వేసవిని దష్టిలో పెట్టుకొని స్టోరేజ్ ట్యాంకులను ముందస్తుగా నింపుకోవాలని, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా కుళాయి కనెక్షన్లు ఇవ్వాలనీ, జగనన్న లేఅవుట్లకు నీటి సరఫరా చేయాలన్నారు. గ్రామదర్శినిపై స్థానిక జడ్పీటీసీ సభ్యులకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని సభ్యులు ప్రస్తావించగా, తెలియపరచడం ద్వారా స్థానిక సమస్యలను తెలియజేయడానికి ఆస్కారం ఉంటుందని గన్నవరం, కంకిపాడు జడ్పీటీసీ సభ్యులు చైర్ పర్సన్‌ను కోరారు. అధికారుల ద్వారా సమాచారం అందిస్తామని ఉప్పాల హారిక హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ జి. శ్రీనివాసరావు, వైస్ చైర్ పర్సన్లు గరికపాటి శ్రీదేవి, గుడిమళ్ల కష్ణంరాజు, జెజడ్పీటీసీ సభ్యులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ బడ్జెట్ రూ.175.88 కోట్లు

జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.175.88 కోట్ల బడ్జెట్ ను ప్రతిపాదిస్తున్నట్లు జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక తెలిపారు. 1995, 1998 ప్రభుత్వ ఉత్తర్వుల నెం.15, 438 నిబంధనలు అనుసరించి ప్రభుత్వం నిర్దేశించిన నిర్ణీత ఫార్మెట్లో బడ్జెట్ అంచనాలు తయారు చేసినట్లు చెప్పారు. జడ్పీ చైర్ పర్సన్ ప్రవేశ పెట్టిన జిల్లాపరిషత్ 2023-24 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ సభ్యులు ఆమోదించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రారంభ అంచనా రూ.175.88 కోట్లు కాగా, ఆదాయపు అంచనా (మిగతా 6లో)

ప్రభుత్వ సాయం అందటం లేదు

- కిడ్నీ వ్యాధి బాధితుల గోడు
- ఎ.కొండూరు మండలంలో సిపిఎం బృందం పర్యటన

'డయాలసిస్ చేయించుకునే మాకు ప్రభుత్వం సాయం అందడం లేదు. ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్నా టెస్టులకు, మందులకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోంది. వ్యాధి తీవ్రతతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి అందాల్సిన మట్టి ఖర్చులు అందలేదు.' అని. ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం చైతన్యనగర్ తండా, ఎ.కొండూరు అంబేద్కర్ కాలనీల్లో కిడ్నీ బాధితులు, వారి కుటుంబ సభ్యులు వాపోయారు. ఆయా కాలనీల్లో పర్యటించిన సిపిఎం బృందం వద్ద తమ గోడు వెళ్లబోసుకున్నారు.



కిడ్నీ బాధితుల సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నాయకులు బాబూరావు, డివి కృష్ణ తదితరులు

ప్రజాశక్తి -తిరువూరు, ఎ.కొండూరు

చైతన్యనగర్ తండా, అంబేద్కర్ నగర్ కాలనీల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబురావు, జిల్లా కార్య దర్శి డి.వి.కృష్ణ మండల నాయకులతో కలిసి బుధవారం పర్యటించారు. బాధితుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆరు సంవత్సరాల నుండి విజయవాడలోని ప్రయివేటు ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకుంటున్నామని, నెలకు రూ. ఐదు వేలు ఖర్చవుతుందని, డయాలసిస్ రోగులకు ఇచ్చే రూ.10 వేలు రావడం లేదని కిడ్నీ వ్యాధి బాధితురాలు బాణావతు కోటమ్మ నాయకుల వద్ద మొరపెట్టుకుంది. ఆసుపత్రి ఖర్చులకు అప్పులు చేయాల్సి వస్తోందని వాపోయింది. ప్రభుత్వాసుపత్రుల్లో మందులు పని చేయడం లేదనీ, విజయవాడ ప్రయివేటు ఆసుపత్రికి వెళు న్న తమకు నెలకు రూ. 20 వేలు ఖర్చవుతోందని బాణావతు రాజు, లక్ష్మి దంపతులు వాపోయారు. కూలి పనులకు వెళ్లి జీవించే తమకు చికిత్స భారంగా మారిందని తెలిపారు. తిరువూరులో ప్రభుత్వం ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రానికి వెళ్తే టెస్టులకు రూ.1500 అవు తున్నాయని, డయాలసిస్ చేసేటప్పుడు చలిపుడుతుందంటే ఇంజక్షన్ బయటకురాస్తున్నారని, అది రూ.300 అవుతుందని, బాణావతు పగడమ్మ నాయకులకు వివరించింది. కిడ్నీ వ్యాధితో చనిపోయిన తన భార్య సీతమ్మ మట్టిఖర్చులకు రూ. 10 వేలు తమ వద్దే తీసుకుని తమకే ఇచ్చి ఫొటో దిగారనీ, ఐదు నెలలుగా డబ్బులు మాత్రం ఇవ్వలేదని సీతమ్మ భర్త భూక్యా ధర్మయ్య, కుటుంబ సభ్యులు సిపిఎం నాయకుల వద్ద గోడు వెళ్లబోసుకున్నారు ఎ.కొండూరు అంబేద్కర్ కాలనీలో ఇటీవల కిడ్నీ వ్యాధితో మృతి చెందిన వేల్పుల ఏసు కుటుంబాన్ని సిపిఎం నాయకులు పరామర్శించారు. విజయవాడ తీసుకెళ్తే ఆరోగ్యశ్రీలో డయాలసిస్ మూడు సార్లకు మాత్రమే వర్తిస్తుందని, ఆ తర్వాత తమను డబ్బులు పెట్టుకోవాలని డాక్టర్లు చెప్పారని ఏసు కుటుంబ సభ్యులు తెలిపారు. రోజుకు రూ.3000 చెల్లించి ఐదు రోజులు చేయించామని, ఇక స్తోమత లేక తిరువూరు డయాలసిస్ కేంద్రాన్ని తీసుకెళ్లినా ప్రయోజనం కనిపించలేదన్నారు. రెక్కాడితే కానీ, డొక్కాడని మాకు దిక్కైన ఇంటి పెద్దను మాయదారి కిడ్నీ రోగం పొట్టనపెట్టుకుందని, కనీసం ప్రభుత్వం మట్టి ఖర్చులు కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



సమస్యలు పరిష్కరించాలని స్థానికులతో కలిసి ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు బాబూరావు, డివి.కృష్ణ

చైతన్యనగర్ తండాలో మరో 130 మంది

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం డాక్టర్‌ని ఫోన్లో కిడ్నీ వ్యాధిపీడితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చైతన్యనగర్ తండాలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు పాతవారు 123 మంది ఉండగా డయాలసిస్ 21 మంది చేయించుకుంటున్నారని వైద్యులు తెలిపారు. మరో 130 మంది కిడ్నీ రోగులను కొత్తగా గుర్తించామని చెప్పారు. అధికారిక లెక్కలే ఈవిధంగా ఉంటే ఇంకా (మిగతా 6లో)

వయ్యారిభామ మొక్కలను నివారిద్దాం : కలెక్టర్


మొక్కలను తొలగిస్తున్న కలెక్టర్, తదితరులు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : జీవకోటి అనారోగ్యానికి కారణమైన వయ్యారి భామ కలుపు మొక్క లను నివారించి బావితరాల ఆరోగ్యాని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు కోరారు. పార్థీనియం మొక్కల సామూహిక నిర్మూల కార్యక్రమంలో భాగంగా బుధవారం విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి పార్థీనియం కలుపు మొక్కల నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలను తొలగించి దగ్ధం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవకోటి ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపడంతో పాటు పంటల ఎదుగుదలలో దుష్ఫలితాలను ఇస్తున్న పార్థీనియం వయ్యారి భామ కలుపు మొక్కలను నివారించి భావితరాల ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాల్సి ఉందన్నారు. 1950 దశకంలో ఇతర దేశాల నుండి గోధుమలు దిగుమతుల ద్వారా పార్థీనియం కలుపు మొక్కల విత్తనాలు మన దేశానికి ప్రవేశించడం జరిగిందన్నారు. అప్పటి నుండి పంట పొలాలు బహిరంగ ప్రదేశాలు పాఠశాలలు, రహదారులకు ఇరువైపులు, చెరువుగట్ల వంటి ప్రదేశాలలో ఈ మొక్కలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. పార్థీనియం మొక్క ఊపిరితిత్తులవ్యాధి, చర్మవ్యాధులు, జ్వరం వంటి బాధలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పార్థీనియం మొక్కల నిర్మూలన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ నుపూర్ అజయ్, జిల్లా పంచాయతీ అధికారి జె. సునీత, డియం అండ్ హెచోడా. యం సుహాసిని, గ్రామ వార్డు సచివాయల ప్రత్యేక అధికారి కె. అనురాధ, జిల్లా పశుసంర్థక శాఖ అధికారి విద్యాసాగర్, వ్యవసాయ శాఖ డిడి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి బి. రంగనాథ్, యంపిడివో భార్గవి, గ్రామ సర్పంచి కె. సరళ, పంచాయతీ సెక్రటరి జిటివి. రమణ, ఉప సర్పంచి కలకోటి బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పొలారెడ్డి చంద్రారెడ్డి, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, స్వయం సహాయక బందాల, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'వైఎస్ఆర్ ఆసరా' చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-చందర్లపాడు : చందర్లపాడు మండల మహిళా సమైక్య పరిధిలో ఉన్న 1108 పొదుపు సంఘాల్లోని 11,080 మంది మహిళలకు రూ.9 కోట్ల 22 లక్షల రూపాయల రుణమాఫీ మూడో విడత కింద విడుదల చేసినట్లు నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు అన్నారు. స్థానిక మండల వెలుగు మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా మూడో విడత వారోత్సవాల కార్యక్రమంలో జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆసరా రుణమాఫీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పొదుపు సంఘాలు దేశంలోని మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, మహిళ సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేసి వారికి అందిస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో జగనన్న ప్రభుత్వం వైయస్సార్ ఆసరా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ.పిడి శ్రీనివాసరావు, ఎంపీపీ వేల్పుల ఏసమ్మ, జడ్పిటిసి ముక్కపాటి నరసింహారావు, జిల్లా మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు శాఖమూరి వెంకట కుమారి, వైస్ ఎంపీపీ లు నల్లాని రమాదేవి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడరూరల్ :** విజయవాడ రూరల్ మండలంలోని ఐదు పంచాయతీ ల్లో గల 698 స్వయ సహాయక సంఘాలకు రూ.6,20,52,650ల వైఎస్సార్ ఆసరా నిధులు విడుదల చేసినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత కష్ణ ప్రసాద్ తెలిపారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని సాయిపురం కాలనీలో సచివాలయం ఆవరణలో వైయస్సార్ ఆసరా ఉత్సవాల కార్యక్రమానికి శాసనసభ్యులు కష్ణప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జడ్పిటీసి కె.సువర్ణరాజు, వైస్ ఎంపిపి. వి సురేష్,ఎఎంసి చైర్మన్ కె. సురేష్, తహసీల్దార్ జాహ్నవి, ఎంపిడిఓ. భారతి, సర్పంచ్ లు ఉయ్యూరు గోపాలరావు, వేముల సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ'పై ముమ్మర ప్రచారం


విజయవాడలో...


వీరులపాడులో...


వత్సవాయిలో...



విజయవాడఅర్బన్‌లో...

ప్రజాశక్తి-విజయవాడ : వచ్చే నెల 5న ఢిల్లీలో జరిగే ధర్నా కార్యక్రమానికి బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ, ఆ సంస్థలోని ఎంప్లాయిస్ యూనియన్ బుధవారం పలు ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. లెనిన్ సెంటర్, ఏలూరు రోడ్డు, అప్సర సెంటర్, అలంకార్ సెంటర్ తదితర ప్రాంతాల్లో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు, యూనియన్ నాయకులు కరపత్రాలను పంపిణీ చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలాజి, రామారావు, రమేష్, రమాదేవి, బోస్, సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం బాబూరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే పద్మావతిఘాట్ ఏరియాలోని సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జరిగిన ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు తూర్పు సిటీ అధ్యక్షులు విబి రాజు, కార్మికసంఘం తూర్పు సిటీ కార్యదర్శి బి రూబెన్‌కుమార్ పలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్ రాజు, కళ్యాణ్, చిరంజీవి, ఆంజనేయులు, వెంకట్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి బి. రాము పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన వత్సవాయిలో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. బిజెపి అధికారం లోకి వచ్చిన 8 సంవత్సరాల కాలంలో ప్రజా సంపదనంతా పెట్టుబడుదారులు, కార్పొరేట్లుకు దోచిపెడుతోందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రసాద్, రాజు, దేవరాజు, కొండలు, సాంబయ్య, బాబురావు, మోహనరావు, తిరపతయ్య, వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వీరులపాడు :** చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు కే కమల, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణం, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి చాటల్ రవి తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి -నందిగామ :** ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మధ్యాహ్న భోజన కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం నందిగామ సుందరయ్య భవనంలో నందిగామ మండల మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కట్టారపు గోపాల్ మాట్లాడుతూ ఏజెన్సీ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ సంఘం అధ్యక్షురాలు ఆదూరి సుశీల, నాయకులు నాగేంద్రమ్మ, మల్లేశ్వరి, పలువురు ఏజెన్సీ కార్మికులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని నందిగామ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం నాయకులు శ్రీను, రవి, బ్రహ్మం, దాసు, యోహాను , రవి కార్మికులు పాల్గొన్నారు.

అలాగే రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎప్రిల్ 5న చేపట్టిన ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ నాయకులు నాయకులు ఆకుల వెంకటనారాయణ పిలుపునిచ్చారు. ఎప్రిల్ 5న ఛలో ఢిల్లీ జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం రాత్రి నందిగామ మండలంలోని కమ్మవారి పాలెం గ్రామంలో వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. జర్నలిస్టులు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, కమ్మవారిపాలెం గ్రామ సిపిఎం కార్యదర్శి కటారపు సురేష్, కటారపు రాయప్ప పాల్గొన్నారు. **ప్రజాశక్తి-విజయవాడఅర్బన్ :** చలో ఢిల్లీని విజయవంతం చేయాలని కోరుతూ సిఐటియు విజయవాడ తూర్పు సిటీ అధ్వర్యంలో నగరంలోని కొత్త ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా తూర్పు సిటీ అధ్యక్ష, కార్యదర్శిలు ఎన్.కోటబాబు, వి. బి. రాజు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. గొల్లపూడి, కె.తాడేపల్లి, ఎనికేపాడు,నున్న, తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు కు ఘనంగా నివాళులు అర్పించారు. గొల్లపూడిలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. నున్నలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి డా. నందమూరి తారకరామారావు ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంపా శ్రీనివాస్ యాదవ్,ఆరేపల్లి సోములు, కందుల లీలాకష్ణ,ఈడే పోతురాజు, బేతపూడి ముత్తయ్య, వల్లూరి శివ, తొర్లికొండ రవి, అవుతు గోపాల్‌రెడ్డి ఢిల్లీ కోటయ్య, పరసా సురేష్, కారుముడి శ్రీనివాసరెడ్డి, నూతలపాటి బాబురావు, సుంకర శంకర్,చల్లా మాల్యాద్రి,ఆకుల సుబ్బారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కంచికచర్ల :** టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం కంచికచర్ల మండలం లో ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. స్థానిక సత్రం బడి సెంటర్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పరిటాల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పక్కన పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. గొట్టుముక్కల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు గోగినేని అమర్ నాథ్, శ్రీనివాస్, సర్పంచ్ రాజ్ కుమార్ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. గనిఆత్కూరు, కీసర,, పెండ్యాల, మొగులూరు, మున్నలూరు తదితర గ్రామాల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. **ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్ :** విజయవాడ 57వ డివిజన్ టిడిపి కార్యాలయంలో నాగవంశ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, ఎరుబోతు. రమణారావు ఆధ్వర్యంలో 41వ ఆవిర్బవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు బోని నాని, అబ్దుల్ నాగుల్ మీరా, వేణుగోపాల్, సత్యనారాయణ, శివాజీ పాల్గొన్నారు. **ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలో పలు డివిజన్లలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్చిమ టిడిపి కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, భారీ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఊర్మిళా సుబ్బారావు నగర్ పార్కు సెంటర్ నందు 43వ డివిజన్ టిడిపి అధ్యక్షులు దూది బ్రహ్మయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, వద్ధులకు పళ్ళు పంపిణీ చేశారు. అలాగే 42వ డివిజన్ భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీ అప్నాబజార్ సెంటర్, శివాలయం సెంటర్‌లలో డివిజన్ అధ్యక్షురాలు యేదుపాటి వెంకట రమణి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుంకు నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు ఆలుగండ్ల సుబ్బారెడ్డి, యేదుపాటి రామయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ :** నందిగామ పట్టణంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకులు బుధవారం నిర్వహించారు. గాంధీ సెంటర్లో, టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ జెండాను మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆవిష్కరించారు. గాంధీ సెంటర్లో నందమూరి రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు కమతం నర్సిరెడ్డి, బండ్లమూడి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి సీతాపతి పాల్గొన్నారు. **ప్రజాశక్తి మైలవరం :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు జన్మదినోత్సవాన్ని బుధవారం మైలవరంలో నిర్వహించారు. స్థానిక బోస్ బొమ్మ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో ఉమాను గజమాల తో సత్కరించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. .**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసం వద్ద నుండి ర్యాలీగా మొదలై ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకొని అక్కడ అన్న ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో పలు ప్రదేశాలలో జెండా ఎగురవేశారు.మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, యువ నాయకులు నెట్టెమ్ శివరాం, నూకల కుమార్ రాజా, కట్ట వెంకట నరసింహారావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండలంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు బొమ్మిన కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలైన వారికి అన్నదానం ఏర్పాటు చేశారు. టిడిపి నాయకులు విజయబాబు, కిరణ్ కుమార్ రెడ్డి, అంజిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.


విజయవాడరూరల్‌లో...



కంచికచర్లలో...

గన్నవరం పంచాయతీ సమావేశం రసాభాస

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయితీ సర్పంచ్, పాలకవర్గ సభ్యుల మధ్య నెలకొన్న విభేదాలు కారు చిచ్చులా రగులుతూనే ఉన్నాయి. బుధవారం పంచాయతీ కార్యాలయంలో జరిగిన అత్యవసర పాలకవర్గ సమావేశంలో సర్పంచ్ నిడమర్తి సౌజన్య కొంతమంది వార్డు మెంబర్ల తీరుపై నోరు చేసుకున్నారు. మీకు ఎవరికీ సమాధానం చెప్పాల్సిన పని లేదు, నన్నెవరూ ఏమి చేయలేరు, నా జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని హెచ్చరించారు. వార్డు మెంబర్లు సగ్గుర్తి చంద్రిక, సూరం విజయలక్ష్మి, ప్రసాద్, ఉప సర్పంచ్ పాలడుగు నానిలు కల్పించుకుని ప్రశ్నించడంతో సర్పంచ్ కోపంతో ఊగిపోయారు. పంచాయతీ కార్యదర్శి బాపూజీ వారందరినీ సర్దుబాటు చేశారు. పంచాయతీలో కాంట్రాక్టు లేబరు కింద పని చేయడానికి 96 మందికి అనుమతి ఇస్తూ తీర్మానం చేశారు. గోపాలకష్ణ అనే వ్యక్తి ఖాళీగా ఉండటం వల్ల అతనిని తొలగించినట్లు చెప్పారు. కొత్త వ్యక్తులు ఎవరినీ పనుల్లోకి తీసుకోవడానికి వీలులేదని తీర్మానం చేయించారు.




మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

వెంటనే నష్టపరిహారం అందించాలని రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి, కత్తివెన్ను మండలాల్లో 2020 సంవత్సరం ఏప్రిల్‌లో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం ఇప్పటివరకు రాలేదని, వెంటనే పరిహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కష్ణా జిల్లా రైతు సంఘ కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు బుధవారం మాట్లాడుతూ 4 వేల 524 మంది రైతులకు మూడు కోట్ల 36 లక్షల 81100 ఒక వంద రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారంగా ప్రకటించి బంటుమిల్లి సబ్ ట్రెజరీకు ప్రకటించిన మొత్తాన్ని జమ చేసినా నేటికీ రైతుల ఖాతాల్లో జమకాలేదన్నారు. ఈ విషయంపై మంత్రి జోగిరమేష్, కలెక్టర్‌కు, ఎంపి బాలశౌరికి అనేకసార్లు వినతిపత్రాలు అందించినా ప్రయోజనం శూన్యమన్నారు. వెంటనే ఇప్పటికైనా రైతులు ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల రైతు సంఘ అధ్యక్షులు మలిశెట్టి శివరాం ప్రసాద్, బంటుమిల్లి కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, కత్తివెన్ను మండల రైతు నాయకులు పుప్పాల నరసింహారావు, బంటుమిల్లి మండల రైతు నాయకులు సమ్మిట నాంచారయ్య, రైతులు పాల్గొన్నారు

'వైఎస్ఆర్ ఆసరా'తో మహిళల ఆర్థిక ప్రగతి : మంత్రి

ప్రజాశక్తి-గూడూరు : స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహెూన్నత సంకల్పమని, వారు ఇతరులపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించేలా ప్రోత్సహించేందుకు 'వైఎస్సార్ ఆసరా' పథకానికి ఆయన రూపకల్పన చేశారని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తెలిపారు. బుధవారం వైయస్ఆర్ ఆసరా పథకం వారోత్సవాల్లో భాగంగా గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో బహిరంగ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత మంత్రి జోగి రమేష్ గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో 40 లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయం, అలాగే 21 లక్షల 80 వేల రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న రైతు భరోసా కేంద్రం భవనాలకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైయస్సార్ ఆసరా మూడవ విడత లో కప్పలదొడ్డి, ఆకులమన్నాడు, గండ్రం, రామానుజవర్త లపల్లె, లేళ్ళ గరువు, ముక్కోల్లు, గురిజేపల్లె, పోసినవారి పాలెం గ్రామాలకు 322 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,347 మంది లబ్ధిదారులకు 2 కోట్ల 23 లక్షల 65 వేల 668 రూపాయలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కప్పలదొడ్డి గ్రామ సర్పంచ్ యక్కల మాధవి నాగరాజు, గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, బూరగడ్డ రమేష్ నాయుడు, గూడూరు ఎంపిపి సంగా మధుసూదన రావు, యువ నాయకుడు జోగి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందిస్తున్న మంత్రి జోగిరమేష్

ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థిక సుస్థిరత సాధించినపుడే పేద కుటుంబాల ఆర్థిక ప్రగతి సాధ్యమని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక చంద్ర రాజేశ్వర రావు వికాస కేంద్రంలో బుధవారం జరిగిన వైఎస్ఆర్ ఆసరా పథకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమూడవ విడత ద్వారా 912 సంఘాల డ్వాక్రా మహిళలకు 9,077 మందికి రూ.8,70,79, 599లు లబ్ది చెక్కు అందించారు. వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం సిహెచ్ వివి బాపనయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ కే విజయ్ కుమార్, ఎంపీడీవో కే అరుణ్‌కుమారి, ఈవోఆర్‌డి బూరేపల్లి అశోక్ కుమార్, జెడ్పిటిసి సభ్యురాలు రాజులపాటి కళ్యాణి, ఎంపిటిసి సభ్యులు ద్వారకనాథ్, లక్ష్మీపురం, వక్కలగడ్డ, పాగోలు, నడకదురు పురిటిగడ్డ సర్పంచులు పాల్గొన్నారు

టిప్పర్ లారీ ఢీకొని వ్యవసాయ కూలీ మృతి

- రూ.4 లక్షల పరిహారం అందజేత

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం బీబీ గూడెం దాసరి కాలనీ వద్ద కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ ను టిప్పర్ లారీ ఢీకొన్న సంఘటన బుధవారం తెల్లవారు జామున జరిగింది. ఈ ప్రమాదంలో వ్యవసాయ కూలీ ఆదాం మృతి చెందగా, 8మంది గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం... తెల్లవారుజామున ట్రాక్టర్ లో వరి కుప్ప నూర్చేందుకు 9 మందితో వెళ్తున్న ట్రాక్టర్ ను గ్రావెల్ లోడుతో వస్తున్న టిప్పర్ లారీ ఢీ కొట్టింది. మతుడు కాండ్రు ఆదాం బీబీ గూడెం దాసరి కాలనీ చెందిన వ్యక్తిగా గుర్తించారు. లారీ డ్రైవర్ పరారీ అయ్యాడు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ తీవ్రంగా గాయపడిన 8 మందిని ఆసుపత్రికి తరలింపు చేసారు. ఈ సంఘటనపై దాసరి కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ శవంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. లారీ యజమాని వచ్చి మాట్లాడే బాధ్యత కుటుంబానికి న్యాయం చేసే వరకు శవాన్ని తీసేది లేదంటూ బైఠాయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీ సంబంధిత లారీ ఓనర్ తో మాట్లాడి ఆదాం కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు పరిహారం ఇప్పించారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఎనిమిదిమంది కూలీలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున తన సొంత నిధులు ఆర్థిక సహాయం చేశారు. ఎస్సై రమేష్ బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బిబిగూడెంలో ఆందోళన చేస్తున్న మృతుని బంధువులు

గుండెపోటుతో సాతులూరు ఉప సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-బంటుమిల్లి : సాతులూరు ఉపసర్పంచ్ రాజా గుండెపోటుతో బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి హుటాహుటిన సాతులూరులోని రాజా గహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు పరామర్శించి రాజా మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు జోగి రాజీవ్, బంటుమిల్లి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా వార్షిక బడ్జెట్ తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన బుధవారం వార్షిక బడ్జెట్ సమావేశం నిర్వహించారు. సమావేశములో బడ్జెట్ కేటాయింపులు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ 2022-23 కు సవరించిన బడ్జెట్ అంచనాలు, 2023-24లో బడ్జెట్ అంచనాలు ప్రవేశపెట్టారు. 2022-23 సంవత్సరము సవరించి బడ్జెట్లో సాధారణ, మూలధనం రూ 1121.28 లక్షల నిల్వలు, రూ 6423.51 లక్షల ఆదాయము, రూ 5441.85 లక్షల వ్యయంగా అంచనా చేయబడింది. ప్రభుత్వ గ్రాంటులు 2022-23 లో సవరించబడిన అంచనాలతో రావలసిన ప్రత్యేక గ్రాంట్లు కలుపుకొని ఇంత వరకు వ్యయం మొత్తము రూ 2102.94 లక్షలతో ముగించారు. 2023-24 వార్షిక బడ్జెట్ అంచనాలు సాధారణ, మూలధనం రూ 1802.94 లక్షల నిల్వలతో ప్రారంభించి రూ 1119.85 లక్షల నిల్వలతో ముగించారు. అంతా కలిపి రూ 14273.92 లక్షలు ఆదాయము, 14957.01 లక్షలు వ్యయముగా అంచనా వేయబడింది. అయితే 2023-24 గాను సాధారణ నిధుల నుండి రూ 475.00 లక్షలు అభివద్ధి పనులకు కేటాయించారు. అయితే నగరంలో రోజువారీ వ్యాపారులు వద్ద వసూలు చేసే ఆశీలు రద్దు చేయటంపై టీడీపీ కార్పొరేటర్ లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఆసీలు వసూల్ చేయని పక్షంలో 75 లక్షలు రాబడి కార్పొరేషన్ కోల్పోవలసి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ చంద్రయ్య, డిప్యూటీ మేయర్లు తంటిపూడి కవిత, లంకా సూరిబాబు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



'చలో ఢిల్లీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం (బాపులపాడు) : ఏప్రిల్ 5వ తేదీ చలో ఢిల్లీ కార్యక్రమం జయప్రదం చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ వ్యతిరేకించాలని బాపులపాడు మహాత్మా గాంధీ నగర్ లో పంచాయతీ కార్మికులు కే సీతనాపురం లో బిల్డింగ్ ట్రాన్స్పోర్ట్ నాయకులు కసింకోట నాగరాజు శివ బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. నాగరాజు, పిల్లి కనకారావు, బంగారు బాబు, రాజనాల సురేష్, నాగేశ్వరరావు, వడ్డిగిరి శ్రీనివాసరావు, బత్తుల రాంబాబు, సాతులూరు బాలరాజు, సిఐటియు మండల కార్యదర్శి నల్లి ఆంజనేయులు పాల్గొన్నారు



ధాన్యం డబ్బులు జమచేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం

- ఎంఎల్ఎ కైలే ఎదుట రైతుల ఆవేదన

ప్రజాశక్తి-పెదపారుపూడి : ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం అని పెదపారుపూడి రైతులు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ వద్ద వాపోయారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జగనన్న ఇళ్ల కాలనీలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెదపారుపూడి రైతులు ఎమ్మెల్యేను కలిసి తమ గోడును విన్నవించారు. మూడు నెలలు గడుస్తున్నా ధాన్యం డబ్బులు రైతులు ఖాతాలను జమ కాలేదని అన్నారు. ధాన్యం డబ్బులు త్వరలోనే రైతుల ఖాతాలలో పడే విధంగా చూస్తానని ఎమ్మెల్యే అనిల్ కుమార్ హామీ ఇచ్చారు. అనంతరం ఇళ్ల నిర్మాణాలపై రివ్యూ నిర్వహించారు.

పది పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో 10వ తరగతి పరీక్షాలు ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం అమరావతి సచివాలయం నుండి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ 10వ తరగతి పరీక్షల నిర్వహణ గురించి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యలు వివరించారు. జిల్లాలో 391 హైస్కూళ్లకు చెందిన మొత్తం 22,436 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరుకానున్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 143 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో ఎఎస్పి రామాంజనేయులు, డిఈవో తహెరా సుల్తానా, డిఎంఅండ్ హెచ్‌వో డా. జె. గీతాబాయి, డివైఈవో సుబ్బారావు, కామన్ పరీక్షల అసిస్టెంటు కమిషనర్ డెవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత : కలెక్టర్



ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గహ నిర్మాణానికి సంబంధించి ఉగాది లక్ష్యాల సాధనలో మొదటి స్థానంలో ఉన్నామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి మండల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి గహనిర్మాణం, ఓటిఎస్, రీసర్వే తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో గహ నిర్మాణంలో గత వారం జరిగిన పురోగతి మండలాల వారీగా కలెక్టర్ మీ లక్ష్య సాధనలో వెనుకబడ్డ మండలాలు పికప్ కావాలని ఆదేశించారు. స్టేజ్ కన్వర్షన్లో సాధించిన ప్రగతి పట్ల కలెక్టర్ సంతప్తి వ్యక్తం చేస్తూ జగనన్న కాలనీలలో విద్యుత్, తాగునీరు సౌకర్యం కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు, డ్వామా పిడి మరియు పిడి ఇన్చార్జి జి.వి. సూర్యనా రాయణ, డి.ఎల్డీవో సుబ్బారావు, సర్వే ఎడి గోపాలరాజు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నీచర్ వితరణ

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేమల్లెకు స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడా అనుభూతి 2022-23 కార్యక్రమంలో భాగంగా సుమారు 15000 రూపాయలు విలువగల నాలుగు బల్లలను స్థానిక ప్రధానోపాధ్యాయురాలు దుగ్గిరాల ఝాన్సీ రాణి బుధవారం పాఠశాలలో అందించారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాంచ్ మేనేజర్ ఎల్ ప్రశాంత్ మరియు సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు మేనేజర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల కు మరియు విద్యార్థులకు కావలసిన వసతులను సమకూర్చడానికి బ్యాంక్ ఆఫ్ బరోడా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ ఉపాధ్యాయులు దారపు రెడ్డి భాస్కరరావు, డి రవికిషోర్, కే మంజులత తదితరులు పాల్గొన్నారు.



విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

విరాళాల సేకరణ

ప్రజాశక్తి -నందిగామ : త్రిపుర రాష్ట్రంలో ఇటీవల బిజెపి,ఆర్ఎస్ఎస్ మతో న్మాధులు సిఐటియు కార్యాలయం ధ్వంసం అయి నందుకు నిరసనగా, నందిగామలో సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం విరాళాల సేకరణ చేపట్టారు. నందిగామ పట్టణంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, మధ్యాహ్న భోజన ఎజెన్సీ కార్మికులు, అంగన్వాడీ కార్మికులు, ఆశా వర్కర్లు పలువురు అసంఘటిత రంగ కార్మికులు తమకుతోచనంతా ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి నాయిక్, మధ్యాహ్న భోజన కార్మిక నాయకురాలు ఆదూరి సుశీల, నాగేంద్రమ్మ, మల్లేశ్వరి పలువురు కార్మికులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి వాలీబాల్‌లో మహిళా పోలీస్ ప్రతిభ

ప్రజాశక్తి-కంచికచర్ల : ఆలిండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ నేషనల్స్ లో ప్రతిభ కనబరిచిన మహిళా పోలీస్ ను నందిగామ రూరల్ సిఐ ఐవి నాగేంద్ర కుమార్, స్థానిక ఎస్ఐ పివియస్ సుబ్రహ్మణ్యం అభినందించారు. ఈ నెల 22 నుండి 26 వరకు కేరళలో జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ వాలీబాల్ నేషనల్స్ లో ఆంధ్ర ప్రదేశ్ తరుపున యన్. టి. ఆర్ జిల్లా కంచికచర్ల మండలం గనిఆత్కూర్ గ్రామం లో మహిళ పోలీస్ గా పనిచేస్తున్న జి. విక్టర్ కుమారి జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-మైలవరం : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక వ్యవసాయ శాఖ నూతన ఏడిఏ, ఏవో కార్యాలయాల భవనాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం సీఎం జగన్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రైతులు సౌకర్యార్థం నిర్మించిన కార్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎంసీ చైర్మన్ అప్పిడి. సత్యానా రాయణ రెడ్డి,సర్పంచి మంజు భార్గవి, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



కార్యాలయాలు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వసంత కృష్ణప్రసాద్

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాలు

● సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో కామ్రేడ్ గొట్టిముక్కల సైదా రెడ్డి 11 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం రాత్రి అమరవీరుల సంస్మరణ సభ సిపిఎం నాయకులు జుజ్జువరపు వెంకట రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంస్మరణ సభకు ముందు సిపిఎం నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులతో గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థూపాల వద్ద గల సిపిఎం జెండాను పార్టీ సీనియర్ నాయకులు కాకనబోయిన లింగా రావు ఆవిష్కరించారు. సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వి.కష్ణ గొట్టిముక్కల సైదా రెడ్డి స్థూపానికి, మోరే బుజ్జి బాబయ్య స్తూపానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కోట కష్ణ, మోరే బక్కమ్మ స్తూపానికి షేక్ మోదిన్ జాన్ లు పూలమాలవేసి, అమరవీరులకు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డివి కష్ణ మాట్లాడుతూ జిల్లాలో 180 మంది కోవిడ్ మతులకు అంత్యక్రియలు చేసినటువంటి ఘనత సిపిఎం నాయకులకే దక్కిందన్నారు. 1.45 లక్షల మందికి సహాయం చేశారన్నారు. నరేంద్ర మోడీకి దేశ ప్రజల సంక్షేమం ముఖ్యం కాదని, అంబానీ, ఆధానీల సంక్షేమమే ముఖ్యంగా పనిచేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ సిహెచ్ శ్రీనివాస్, నాయకులు దంతాల వెంకటేశ్వర్లు, దంతాల రాజేశ్వరి, కోట రవికుమార్, న్యాయవాది కె శ్రీనివాసరావు, ఎస్ ప్రణయ్ తేజ, షేక్ గౌస్ మియా, షేక్ మీరా సాహెబ్, కె వెంకటేశ్వరరావు, ఎస్ రామనాథం, అమరవీరుల కుటుంబీకులు, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డివి.కృష్ణ, స్తూపం వద్ద నివాళి (కింద)





బైక్ ర్యాలీ

రసవత్తరంగా జగ్గయ్యపేట 'బార్' ఎన్నికలు

● పోటాపోటీగా ప్రచారం ● గెలుపుపై ఇరువురు ధీమా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఎన్నికలు రసవత్తంగా మారాయి. జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ లో మొత్తం 69 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో ఇద్దరు ప్రెసిడెంట్ పదవికి, మరో ఇద్దరు జనరల్ సెక్రెటరీ పదవికి పోటీలో ఉన్నారు. మిగిలిన పదవులకు ఏకగ్రం అయ్యాయి. వీటిలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అన్నేపాక సుందర్‌రావు, అన్నేపాక కాంతారావులు పోటీ పడుతుండగా, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అభ్యర్థులుగా ఎలమంచిలి నాగ రాజేంద్రప్రసాద్, మెట్టెల వీరాంజనేయులు పోటీపడుతున్నారు. ఒకరికొకరు నేను గెలుస్తా అంటే నేను గెలుస్తానంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్నేపాక సుందర్ రావు గతంలో ఐదు సంవత్సరాలు పాటు బార్ ప్రెసిడెంట్ గా చేసిన అనుభవంతో పాటు గతంలో చేసిన అభివద్ధి పనులు తనను గెలిపిస్తాయని ధీమాతో ఉండగా, అన్నేపాక కాంతారావు గతంలో ప్రెసిడెంట్ గా పోటీ చేసి ఓడిపోవడం, మరోమారు జనరల్ సెక్రటరీగా పోటీ చేసి గెలుపొందారు. సీనియర్ న్యాయవాదిగా, న్యాయ వాదులతో తనకున్నటువంటి సన్నిహిత సంబంధం దశ్య తాను గెలుస్తానని గెలుపు దేమాతో అన్నారు. ఇప్పటికే ప్రచారం గడువు ముగియగా ఎవరికి వారే గెలుపు దీమాతో ఉన్నారు. 69 మంది న్యాయవాదులలో 9 మంది న్యాయవాదులు న్యూట్రల్ గా ఉన్నారు. ఈ తొమ్మిది మంది న్యాయవాదులు ఓట్లు ఎవరికి పడితే వారే గెలుస్తారని తెలుస్తుంది. గెలుపు ఓటములు తెలియాలంటే ఈనెల 31 సాయంత్రం ఐదు గంటల వరకు వేచి చూడాల్సిందే.



మినీ పార్కు పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని నెహ్రూ చౌక్ ప్రాంతంలో నిర్మిస్తున్న మినీ పార్కును బుధవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ మినీ పార్క్ ఇప్పటికే 80 శాతం పనులు పూర్తవడం జరిగిందని ఫౌంటెన్, మొక్కలు, లైటింగ్ మొదలగు సదుపాయాలు త్వరలోనే కల్పించి త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే మరికొన్నిచోట్ల పార్కులు ఏర్పాటు చేస్తున్నామని అప్సర కాంప్లెక్స్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, విజయవాడ రోడ్ లోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద, గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా మినీ పార్కులు నిర్మించడానికి కషి చేస్తున్నామన్నారు. జగ్గయ్యపేట పట్టణాన్ని ఉదయభాను ఆలోచనలతో సుందరీకరణ చేసేందుకు మా కౌన్సిల్ కషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, కమిషనర్ నాగ మల్లేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

జగ్గయ్యపేట పట్టణంలోని మఠం శివాలయం ప్రాంతంలో చిన్న బ్రిడ్జి నుంచి గురప్ప స్వామి దేవాలయం వరకు నిర్మిస్తున్న గ్రావెల్ రోడ్డు, బుక్క వారి వీధి నందు సుమారు పది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు ను బుధవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పరిశీలించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వట్టెం మనోహర్, పందుల రోశయ్య, గెల్లా సంధ్యారాణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్మవారిపాలెం మాజీ సర్పంచ్ మృతి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మండలం కమ్మవారి పాలెం గ్రామ మాజీ సర్పంచి రావెళ్ల సత్యనారాయణ(89) మతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రావెళ్ల సత్యనారాయణ కమ్మవారిపాలెం గ్రామం సర్పంచ్ గా పనిచేసే పలు అభివద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో డొంక రోడ్లు, వీధి దీపాలు డ్రైనేజీలు నిర్మాణం, గ్రావెల్ రోడ్లు, సిసి రోడ్లు నిర్మించి గ్రామ అభివద్ధికి ఎంతో కషి చేశారని గ్రామస్తులు పేర్కొన్నారు. నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కట్టారపు గోపాల్, సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసిం, గోపి నాయక్ , ఎం శ్రీనివాసరావు, ఏవీ నారాయణ, కర్రి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు చాపలమడుగు వెంకటరమణ సాంబశివరావు , వైఎస్ఆర్ పార్టీ గ్రామ నాయకులు చంద్ర కోటేశ్వరరావు, కమ్మవారిపాలెం గ్రామ సర్పంచి పెంట మాల నిర్మల తదితరులు సత్యనారాయణకు నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

నున్న హైస్కూల్‌ను పరిశీలించిన కలెక్టర్

● టెన్త్ విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ బోధన

ప్రజాశక్త - విజయవాడ రూరల్ : జిల్లాస్థాయి కార్యక్రమంలో పాల్గొనేందుకు విజయవాడ రూరల్ మండలం నున్న వచ్చిన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ ఢిల్లీరావు స్థానిక జడ్పీ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జడ్పీ హైస్కూల్‌లోని పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాల ఆవరణలో రూ.1.68 కోట్లతో నాడు - నేడు పథకం కింద నిర్మాణంలో ఉన్న జీ ప్లస్ వన్ అదనపు తరగతుల భవన సముదాయాన్ని పరిశీలించారు. అలాగే పాఠశాలలోని పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్‌కు వెళ్లి వారికి ఇంగ్లీష్ గ్రామర్‌ను బోధించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇంగ్లీష్ టీచర్ సుభాషిణి బోధనా విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేగాకుండా విద్యార్థులతోనూ బ్లాక్ బోర్డుపై గ్రామర్ బోధన చేయించారు. అలాగే గ్రామర్‌కు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇదిలావుండగా, మరో మూడు రోజులలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభంకనున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఎవరూ పరీక్షలకు భయపడవద్దని, ఒక ప్రణాళిక ప్రకారం చదివితే తప్పకుండా విజయం సాధిస్తారన్నారు. కాగా, ఇటీవల విడుదలైన ఎన్ ఎంఎంఎస్ పరీక్షా ఫలితాలలో నున్న హైస్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు జిల్లాస్థాయిలో తొలి మూడు ర్యాంక్లు సాధించినందుకు ఉపాధ్యాయ బందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భూపాల్‌రెడ్డితోపాటు స్టాఫ్ సెక్రటరీ కామినేని కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు కెవిఎస్ ఈశ్వరరావు, అరుణ, పాఠశాల డోనర్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు


'పది'లో పట్టు బిగిస్తేనే ఉజ్వల భవిష్యత్తు

- గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కృషి





ప్రజాశక్తి- గన్నవరం : ప్రభుత్వ ఆధీనంలో నడిచే పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు టెన్త్‌లో నూరు శాతం ఫలితాలు సాధించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వందేళ్ళ చరిత్ర కలిగిన గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో 55 మంది ఇంగ్లీష్ మీడియం, 14 మంది తెలుగు మీడియం మొత్తం 69 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో చదువులో వెనుకబడ్డ వారిని సి, డి గ్రేడ్‌లుగా విభజించి వారికి రోజువారి చాప్టర్లపై పరీక్షలు నిర్వహించారు. ఇచ్చిన హోంవర్కులపై పరిశీలన, డిసిఇబి



మోడల్ పేపర్లు నిర్వహించడం, సబ్జెక్టు టీచర్లతో వాటిపై విశ్లేషణ, అన్ని సబ్జెక్టులో సెల్ఫ్ టెస్టులు, ఆదివారం ప్రత్యేక తరగతులు నిర్వహించడం వంటి చర్యలు చేపట్టారు. 100 రోజులు, 50 రోజుల ప్రణాళికలు విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్నారు. ఒత్తిడి లేకుండా విద్యార్థులతో మెడిటేషన్ చేయించడం, సులభతరమైన టిప్స్ చెప్పడం చేశారు. సి కేటగిరిలో 14 మంది ఉన్నారు. వారికి ఉదయం 8 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 5.30 గంటల వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. బీసీ బోర్డు మెటీరియల్‌తో శిక్షణ ఇస్తున్నారు. ఆరుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున కేటాయించి వారి చదువును పర్యవేక్షణ చేస్తున్నారు.

నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

ఎన్.రవీంద్ర భవాని, ప్రధానోపాధ్యాయురాలు, గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల



102 సంవత్సరాల చరిత్ర కలిగిన గన్నవరం బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేయటం ఎంతో గర్వకారణంగా ఉంది. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఆణిముత్యాలవలె తయారవ్వాలని నా ఆకాంక్ష. విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ప్రయత్నిస్తున్నాం. ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్, స్ఫూర్తి పుస్తకం చదివించటం, ప్రిన్సిపుల్స్ ఆఫ్ వ్యాల్యుయేషన్ వివరించటం, స్కాలర్స్ చేత మోటివేషనల్ క్లాసెస్, పేపర్ ప్రెజంటేషన్ విధానం ఇవన్నీ కూడా విద్యార్థులకు కూలంకుషంగా అవగతమయ్యేవిధంగా వివరణ చేయించాం. పక్కా ప్రణాళికతో అన్ని సబ్జెక్టుల టీచర్లు పగడ్బందీగా శిక్షణ ఇచ్చారు. పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తారని భావిస్తున్నా.

విద్యార్థులు బాగా సన్నద్ధమవుతున్నారు

పి.వి. పద్మావతి (హిందీ), టీచర్, గన్నవరం



ప్రభుత్వం సరఫరా చేసిన స్ఫూర్తి పుస్తకం చాలా ఉపయోగ కరంగా ఉంది. అదేవిధంగా డిసిఇబి వారు ప్రత్యేకించి ఈ సంవత్సరం విద్యార్థుల కోసం తయారుచేసిన రివిజన్ టెస్ట్ పేపర్స్ ప్రతి సబ్జెక్టును 4భాగాలుగా చేసి పరీక్ష పెట్టటంతో విద్యార్థులు చాలా బాగా ప్రిపేర్ అయ్యారు. నిరంతరం మేము పరిశీలిస్తున్నాం. పేపర్ వ్యాల్యుయేషన్ మెథడ్, పేపర్ ప్రెజంటేషన్ విధానం. హిందీకి సంబంధించి ప్రీవియస్ పేపర్స్ రివిజన్, ముఖ్యంగా భాషాకి బాత్, కవి పరిచయ్, ప్రశ్నాపత్రంలో 1నుండి 18 ప్రశ్నలవరకు విద్యార్థులను బాగా ప్రిపేర్ చేశాం. 100 శాతం ఉత్తీర్ణులు అవుతారని ఘంటాపథంగా చెప్పగలం.

ప్రత్యేక తరగతులు చాలా ఉపయోగకరం

పండురి కారుణ్యకుమార్, పదో తరగతి విద్యార్థి



నేను టెన్త్ క్లాస్ సి సెక్షన్‌లో చదువుతున్నాను. మా స్కూల్లో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. వాటికి క్రమం తప్పకుండా హాజరవుతున్నాను. స్టడీ అవర్స్‌లో ఏం చెప్తున్నారో ఇంటికి వెళ్లి కూడా నేను అవే చదువుతున్నాను. స్ఫూర్తి బుక్కు చదివిస్తున్నారు. రివిజన్ పేపర్స్ చేయిస్తున్నారు. ప్రీవియస్ పేపర్స్ పూర్తయ్యాక టీచర్లు దిద్దుతున్నారు. దాని ప్రకారం చదువు తున్నాను. తప్పనిసరిగా స్కూల్ ఫస్ట్ వస్తుందని నమ్మకంతో ఉన్నా. ఇంటర్లో బైపీసీ తీసుకుంటా. వెటర్నరీ డాక్టర్ అవ్వాలనేది నా ప్రగాఢ కోరిక.

బాగా శిక్షణ ఇస్తున్నారు

బి.కిరణ్‌కుమార్, పదో తరగతి విద్యార్థి



మా స్కూల్లో ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ కొనసాగుతున్నాయి. మేము వాటికి రోజూ క్రమశిక్షణాయుతంగా హాజరవుతున్నాం. వెళ్లకపోతే టీచర్లు ఊరుకోవట్లేదు. బాగా చదువుతున్నాం. టీచర్లు స్ఫూర్తి పుస్తకం ద్వారా బాగా ప్రిపరేషన్ చేయిస్తున్నారు. ప్రీవియస్ పేపర్స్ , పరీక్ష మోడల్ పేపర్లు ఇచ్చి చదివిస్తున్నారు. ప్రభుత్వం, డిసిఇబి వారు పెట్టిన రివిజన్ పేపర్స్ చేయిస్తున్నారు. ఆ పేపర్స్‌కు జవాబులు రాసిన వాటిని దిద్ది మాకు ఇచ్చి పేపర్ ఎలా రాస్తే మంచి మార్కులు వస్తాయో వివరించారు. మేము ఎక్కడ ఏయే తప్పులు చేస్తున్నామో తెలియజేస్తున్నారు. అవి మళ్లీ చదివిస్తున్నారు. నాకు చాలా నమ్మకంగా ఉంది. 100 శాతం నాకు ఫస్ట్ క్లాస్ వస్తుంది.

ఎల్ఐసి ప్రయివేటీకరణ ప్రయత్నాలను విరమించుకోవాలి

ఇన్సూరెన్స్ పెన్షనర్ల నిరసనలో నేతలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

దేశాభివద్ధిలో కీలక పాత్ర నిర్వహిస్తున్న ఎల్ఐసి, జిఐసిలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, ఇన్సూరెన్స్ రంగంలోని ఫ్యామిలీ పెన్షనర్లందరికీ ఏవిధమైన సీలింగులు లేకుండా ఒకే విధంగా 30 శాతం పెన్షన్ చెల్లించాలని ఇన్సూరెన్స్ పెన్షనర్లు డిమాండ్‌చేశారు. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోరుతూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

వద్ద ఇన్సూరెన్స్ పెన్షనర్లు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతుగా జరుగుతున్న దేశవ్యాప్త ప్రదర్శనలలో భాగంగా, మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ ఆఫీసు ముందు బుధవారం ఇన్సూరెన్స్ పెన్షనర్లు ప్రదర్శన నిర్వహించారు. మూడేళ్ల క్రితమే ఎల్ఐసి బోర్డు, ఏడాది క్రిందటనే జిప్సా యాజమాన్యం ఏకగ్రీవంగా తీర్మానించి చేసిన సిఫార్సులను వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సర్వీసులో ఉన్న ఉద్యోగులకు వేతన సవరణ చేసినపుడు జీవన వ్యయానికి అనుగుణంగా పెన్షన్ పెంచాలనీ, స్టాక్ మార్కెట్లో ఒడిదుడుకుల మీద ఆధారపడిన నూతన పెన్షన్ స్కీమును రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనీ తదితర సమస్యల పరిష్కారం కోరుతూ పెన్షనర్లు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఐసిఆర్‌సిఎ మచిలీపట్నం డివిజన్ ఉపాధ్యక్షులు సిహెచ్. బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఐసిఆర్ ఏ ప్రధాన కార్యదర్శి బి హెచ్.వి.ఎల్. రాధాకృష్ణమూర్తి మాట్లాడారు. దేశాభివృద్ధికి లక్షల కోట్లు నిధులందిస్తున్న ఎల్ఐసి, జిఐసిలను లాభాపేక్షవరులైన ప్రైవేటురంగానికి అప్పగించే విధానాలకు స్వస్తి పలకాల్సిందిగా కోరారు. ఐసిఇయు మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ ప్రసంగిస్తూ, రిజర్వ్ బ్యాంక్, ప్రభుత్వరంగ బ్యాంకులు, తదితర సంస్థలలో ఫ్యామిలీ పెన్షనర్లకు కనీసం 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లిస్తూ, ఇన్సూరెన్స్ పెన్షనర్ల పట్ల వివక్షత చూపటం సమంజసం కాదన్నారు. ఎల్ఐసి క్లాస్-1 ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్ మాట్లాడుతూ అత్యంత న్యాయ సమ్మతమైన ఇన్సూరెన్స్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ డివిజన్ నాయకులు ఎస్.దిలీప్ మాట్లాడుతూ పెన్షనర్ల ఆందోళనకు మద్దతు తెలిపారు. అనంతరం సిహెచ్. బ్రహ్మయ్య, బిహెచ్.వి.యల్. రాధాకృష్ణమూర్తి, శ్రీ ఎన్. ధనుంజయ రావు, కె. లక్ష్మణ రావు తదితరులతో కూడిన ప్రతినిధి వర్గం సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాలను ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.పి. రామకృష్ణ ని కలిసి అందజేశారు. కేంద్ర ఆర్థిక శాఖామంత్రికి పంపాల్సిందిగా కోరారు. ఇన్సూరెన్స్ పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శనను విజయవంతం చేశారు.

నవరత్నాలతో అన్ని తరగతుల ప్రజలకు మేలు

వైసిపి పమిడిముక్కల మండల నాయకులు మస్తానరావు

ప్రజాశక్తి-పమిడిముక్కల



తమ ప్రభుత్వం నవరత్న పథకాలతో అన్ని తరగతుల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తోందని వైసిపి పమిడిముక్కల మండల నాయకులు మేనుగు మస్తానరావు చెప్పారు. పమిడిముక్కల మండలంలోని తాడంకిలో ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ పేదల అభ్యున్నతి కోసం శక్తివంచన లేకుండా పాటుపడుతున్నారన్నారు. కృష్ణాజిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక జిల్లా అభివృద్ధికి చేస్తున్న కృషి చాలా బాగుందన్నారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ అందిస్తున్న సహకారంతో పమిడిముక్కల జెడ్పీటీసీ సభ్యులు యేనుగు వెంకటరమణకుమారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారని చెప్పారు. పమిడిముక్కల మండలంలోని తాడంకి గ్రామ సమగ్రాభివృద్ధికి తనవంతుగా కృషిచేస్తున్నామని చెప్పారు. తాడంకిలో పాఠశాల, చెన్నకేశవ స్వామి దేవస్థానం అభివృద్ధికి తన వంతు ఆర్థిక సాయం అందజేశానని తెలిపారు.

బెజవాడ నాగరాజుకు సత్కారం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్వయం సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం సంపూర్ణంగా అందజేయడంలో ముందుంటున్న వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బెజవాడ నాగరాజును



డ్వాక్రా మహిళలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెలుగు సిసి కుంచె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి గాను హౌసింగ్ రుణాలు గృహా లక్ష్మి పథకం ద్వారా 52 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరి రూ.50 వేల చొప్పున రూ.26 లక్షలు మంజూరు చేశారన్నారు. జగనన్న తోడు పథకం కింద చిరు వ్యాపారులకు 42 మందికి రూ.10వేలు చొప్పున రూ.4 లక్షలు అందించారన్నారు. డ్వాక్రా మహిళలకు 109 సంఘాలకు రూ.14 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివద్ధికి ఎంతగానో కృషి చేసిన మేనేజర్ నాగరాజును దుశ్యాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేముల ధనలక్ష్మి, మండ నాగమణి, పోలగల శిరీష, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

ఎంఆర్‌పిఎస్ పామర్రు నియోజకవర్గ కన్వీనర్‌గా నాగరాజు

ప్రజాశక్తి-పమిడిముక్కల

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) పామర్రు నియోజకవర్గ కన్వీనర్‌గా బంద్రపల్లి నాగరాజు నియమితులయ్యారని సమితి కృష్ణా జిల్లా నాయకులు పేకేటి ప్రభాకర్ తెలిపారు. పమిడిముక్కల మండల కోకన్వీనర్‌గా వేల్పుల మధు, రాయవరపు చంద్రమౌళి నియమితులయ్యారని పేర్కొన్నారు. ఎ,బి,సి,డిలుగా ఎస్సీ వర్గీకరణ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయాల సాధన కోసం కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో కృష్ణ, సిద్ధులు జయరాజు, బసవయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పి.ప్రభాకర్

జూనియర్ సివిల్ జడ్జిగా హేమలత ఉత్తీర్ణత



ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ కృష్ణలంకకు చెందిన ఆర్.హేమలత జూనియర్ సివిల్ జడ్జిగా ఉత్తీర్ణులయ్యారు. 2021లో నిర్వహించిన పరీక్షా ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఈ నెలలో విడుదల చేసింది. ఈ ఫలితాల్లో హేమలత మొదటి ప్రయత్నంలోనే న్యాయమూర్తిగా ఉత్తీర్ణులయ్యారు. కృష్ణలంకలో నివాసముంటున్న పోలారావు, లక్ష్మీ దంపతుల కుమార్తె హేమలత విశాఖపట్నంలోని దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో న్యాయవాద కోర్సును పూర్తి చేశారు. అలాగే హైకోర్టు న్యాయవాదిగా కొంత కాలం పని చేశారు. హేమలత జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పట్ల సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, పలువురు అభినందనలు తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-భవానీపురం: ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో వేమల శ్రీనివాసరావు కుటుంబం నివాసం వుంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రెండవ కుమారుడు వేమల రత్నాకర్ (26) శ్రీనివాస క్యాటరర్స్ నిర్వహిస్తున్నాడు. ఈవెంట్స్ ఒక సంవత్సరం నుండి నడుపుతున్నాడు. ఈవెంట్స్ ద్వారా వేమల రత్నాకర్‌కు ఓ మహిళా యాంకర్ పరిచయం ఏర్పడింది. ఈవెంట్స్ ద్వారా వచ్చిన ఆదాయం ఇంట్లో ఇవ్వకుండా, బ్యాంక్‌ల ద్వారా తాకట్టు పెట్టిన బంగారు వస్తువులను కూడా సంబంధిత మహిళా యాంకర్‌కు ఇచ్చాడు. దాంతో రత్నాకర్ అప్పులపాలయ్యాడు. డబ్బులు కావాలని తండ్రిని రత్నాకర్ అడిగాడు. దీంతో బంధువుల వద్ద రూ. 2 లక్షలు తీసుకుని కుమారుడికి ఇచ్చాడు. ఈ నెల 28వ తేదీన గుంటూరు చర్చికి వెళ్లి ఇంటికి 29వ తేదీ బుధవారం 7.30 వచ్చాడు. మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో భోజనానికి రాలేదని చూడగా రత్నాకర్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించాడు. చివరిగా యాంకర్‌తో ఫోన్ మాట్లాడినట్లు ఉంది. సమాచారం అందుకున్న భవానీపురం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.


కూలి రావట్లేదని ఉపాధి కార్మికుల మొర

ప్రజాశక్తి-తిరువూరు: ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో ఉపాధి పనిచేసిన తమకు మస్టర్ వేయట్లేదని, డబ్బులు రావట్లేదని ఉపాధి కూలీలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా కళ్యాణ్‌కు వెంంర పెట్టుకున్నారు. బుధవారం ఆయన కూలీలు వద్దకెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూలీలు చెప్పిన సమస్యలను కళ్యాణ్ ఎంపిడిఓకు ఫోన్ చేసి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.కమల, ఆనందరావు, మరియమ్మ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లతో పాటు కృష్ణలంకలో టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఆ పార్టీ నేతల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. టిడిపి కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు (4వ వార్డు) కార్యాలయం వద్ద పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకుల సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు గౌరంగబాబు, మైనార్టీ నాయకులు యూనిస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. ప్రస్తుతం రాబోయే ఎన్నికలే ధ్యేయంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పని చేయాలని కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ రవీంద్రవర్మ, తూమాటి ప్రేమ్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.



మెగా డిఎస్‌సిని తక్షణమే విడుదల చేయాలి : డివైఎఫ్ఐ



ప్రజాశక్తి-తిరువూరు: అధికారంలోకి వస్తే ప్రతియేటా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ గత నాలుగు సంవత్సరాల నుంచి డిఎస్సీ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న విమర్శించారు. నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ తిరువూరు బోసుబొమ్మ సెంటర్‌లో బుధవారం నిరుద్యోగులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ రాష్ట్రంలో టిటిసి, బీఈడీ చేసిన అభ్యర్థులు దాదాపు పది లక్షల మంది డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో సుమారు 25 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉంటే విద్యాశాఖ మంత్రి మాత్రం నోటికి వచ్చిన లెక్కలు చెబుతున్నారని, కనీస అవగాహనా లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, అధ్యక్షులు పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: అదానీ కుంభకోణాలపై దేశంలోని ప్రతిపక్ష పార్టీలన్నీ గగ్గోలు పెడుతున్నా రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్షం టిడిపి మౌనం దాల్చడం వారికి అవమానకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాబూరావు అన్నారు. బిజెపి దుర్మార్గాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా ప్రచార ఆందోళన కార్యక్రమంలో భాగంగా విజయవాడలో అదానీ, మోడీకుమ్మక్కుపై ముద్రించిన కరపత్రాలు, పుస్తకాలను విజయవాడ రైల్వే స్టేషన్ వద్ద జరిగిన ఆటో కార్మికుల సమావేశంలో సిపిఎం నేతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాశీనాథ్, కే.దుర్గారావు, దుర్గావలి, కోటయ్య, బ్రహ్మం పాల్గొన్నారు.

పలు సమస్యలను ప్రస్తావించిన జడ్‌పిటిసిలు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
బుధవారం నాడు జరిగిన జిల్లాపరిషత్ స్థాయీసంఘ సమావేశాల్లో పలువురు జెడ్పీటీసీలు క్షేత్రస్థాయిలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. అధికారుల తీరుపైనా ఫిర్యాదులు చేశారు. దీనికి జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక స్పందించారు. గట్టి హెచ్చరికలు చేశారు. జిల్లాకు మంజూరైన 93 వేల జగనన్న ఇళ్ల నిర్మాణాల్లో ఉగాది నాటికి జిల్లాకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేసి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచామని హౌసింగ్ పీడీ సూర్యనారాయణ తెలిపారు. డ్వాక్రా సంఘాల రుణాల పేరుతో బుక్ కీపర్లు, సీసీలు, ఏపీఎంలు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కంకిపాడు జడ్పీటీసీ సభ్యులు కోరారు. ఓ పక్క సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల లబ్ధిని మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారులకు చేరుస్తుంటే, ఇలాంటి అక్రమాలను ఉపేక్షించేది లేదని, విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ పిడిని ఉప్పాల హారిక ఆదేశించారు.

మామిడి రైతులను ఆదుకోవాలి

అకాల వర్షాలకు నూజివీడు పరిసర ప్రాంతంలో మామిడికాయలు నేలరాలి రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించాయని, నష్టపరిహారం అందించేలా చూడాలని నూజివీడు జడ్పీటీసీ సభ్యులు కోరగా దీనిపై ఇప్పటికే ప్రభుత్వానికి రిపోర్టును సమర్పించామని, రైతులకు న్యాయం చేస్తామని అధికారులు సమాధానమిచ్చారు. మినుము, వేరుశెనగ, మొక్కజొన్న, పొగాకు వంటి నష్టపోయిన పంటలకు ఎన్యూమరేషన్ ఈనెల 30 కల్లా పూర్తిచేసి, ఏప్రిల్ మొదటి వారంలో సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఆఫ్లైన్ ధాన్యం సేకరణ తాలూకా నగదు ఇంకా రైతులకు జమ కాలేదని, కుప్పల మీద వున్న ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గన్నవరం జడ్పీటీసీ సభ్యులు ఎఇ రాణి కోరారు. పశువులకు దాణా ఖర్చు ఎక్కువగా ఉందని, ప్రభుత్వం నుంచి సబ్సిడీ రూపంలో అందించేలా చూడాలని సభ్యులు కోరారు.

నవోదయ ప్రిన్సిపల్ అందుబాటులో ఉండటం లేదు

ముసునూరు మండలంలోని నవోదయ పాఠశాలలో ప్రిన్సిపల్ ఎప్పుడూ అందుబాటులో ఉండటం లేదని, సూసైడ్ కేసులు పెరుగుతున్నాయని జడ్పీటీసీ సభ్యులు ప్రస్తావించారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, అధికారులు పర్యవేక్షించాలని సభ్యులు కోరగా, దీనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని విద్యాశాఖాధికారులు తెలిపారు.

గంజాయి అరికట్టి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి :

కంకిపాడు జెడ్పీటీసీ సభ్యుడు కోటేశ్వరరావు

పునాదిపాడు, ఈడ్పుగల్లు పాఠశాలల్లో కొందరు విద్యార్థులు గంజాయి సేవించి తోటి విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని, తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కంకిపాడు జెడ్పీటీసీ సభ్యులు కోరారు. ఈ అంశంపై ఉప్పాల హారిక సీరియస్ అయ్యారు. దీనిపై కమిటీ వేసి రిపోర్టు సమర్పించాలన్నారు. చుట్టుపక్కల షాపులను సోదా చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిత్యం నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

ఫ్యామిలీ ఫిజిషియన్, రాగి జావపై అవగాహన అవసరం

వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌లలో 14 రకాల టెస్టులు, 105 రకాల మందులను అందుబాటులో ఉంచామని, ఫ్యామిలీ ఫిజిషియన్ ద్వారా ఇంటివద్దనే వైద్యం అందిస్తున్నట్లు ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకునేలా చూడాలని అధికారులు, సభ్యులను ఉప్పాల హారిక కోరారు. అంగన్వాడీ కేంద్రంలో రాగిజావను పలుచగా చేస్తున్నారని వీరులపాడు జడ్పీటీసీ సభ్యులు అధికారులు దృష్టికి తీసుకురాగా, పిల్లలకు అందించే రాగిజావలో నాణ్యత ఉండేలా చూడాలని జడ్పీ చైర్ పర్సన్ అధికారులకు సూచించారు. తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు, తల్లి లేదా తండ్రి లేని 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలకు కేంద్ర ప్రభుత్వం నెలకు రూ.4 వేలు అందిస్తుందని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించి అర్హులైన వారిని గుర్తించాలని హారిక సూచించారు.

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ సాయం అందటం లేదు

ఎక్కువ మంది బాధితులు ఉంటారని బాబూరావు అన్నారు.

బాధితుల సమస్యలు పరిష్కరించకుంటే
దశల వారీ ఆందోళన : బాబూరావు

కిడ్నీ వ్యాధి పీడితులను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందని, వ్యాధి పీడితుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి.హెచ్.బాబూరావు విమర్శించారు. బాధితుల సమస్యలు పరిష్కరించకుంటే దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ, మండల నాయకులతో కలిసి ఆయన బుధవారం తిరువూరు మండలంలోని చైతన్య నగర్ తండా, ఎ.కొండూరు అంబేద్కర్ కాలనీలో కిడ్నీ వ్యాధి భారిన పడిన రోగులను, మృతిచెందిన వారి కుటుంబాలను పరామర్శించారు. ప్రభు త్వం నుండి అందుతున్న సహాయాన్ని, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాబూరావు విలేకర్లతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో 15 మండలా ల్లో కిడ్నీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడే చర్యలను ప్రభుత్వం చేపట్టకపోవడం శోచనీయమన్నారు. తమ ప్రభుత్వం వస్తే ఎ.కొండూరు మండలంలోని ప్రతి ఇంటికి కృష్ణాజలాలను సరఫరా చేయిస్తామని, డయాలసిస్ సెంటర్ నిర్మించి, కిడ్నీ డాక్టర్‌ను నియమిస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఇచ్చిన హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వైఎస్సార్‌సిపి ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలువుతున్న నేటికీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. కిడ్నీ రోగులను గుర్తించి వ్యాధిబారినపడిన వారికి నెలకు రూ. ఐదు వేలు చొప్పున పెన్షన్ అందజేస్తామని, డయాలసిస్ రోగులు మతి చెందితే మట్టి ఖర్చులకు రూ.10 వేలు, కుటుంబానికి రెండెకరాల భూమి ఇస్తామని చెప్పిన మాటలన్నీ బూటకమేనని ఈ నాలుగేళ్లలో తేలిపోయిందని ఆయన విమర్శించారు. కిడ్నీ వ్యాధి నిర్మూలనను నవరత్నాల పథకాల్లో ఎందుకు పెట్టటం లేదని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులు పిట్టల్లా రాలిపోతుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యుడికి ధైర్యం లేదని, ఆయనకు చేతకాదని చెబితే తామ అఖిలపక్షంగా వెళ్లి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని బాబూరావు అన్నారు. కిడ్నీ వ్యాధి బారినపడిన గిరిజనులు, దళితులు మందులకు వేలకు వేలు ఖర్చు చేయాల్సి వస్తోందని, ఆర్థిక స్తోమత లేక వారంతా ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. బాధితులకు అండగా సిపిఎం నిలబడుతుందని చెప్పారు. వారిని ఆదుకోవాలని ఆందోళన చేసిన ఫలితంగా బాధితులకు అరకొరగానైనా అధికారులు న్యాయం చేస్తున్నారని చెప్పారు. కిడ్నీ రోగుల కుటుంబాలన్నిటినీ కూడా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం తీసుకోకపోతే అన్ని సంఘాలను, స్థానిక ప్రజలను కలుపుకుని దశల వారి ఆందోళన చేస్తామని, ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామని బాబూరావు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో సిపి ఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వ రరావు, నాయకులు పానెం ఆనందరా వు, ఆళ్ల అమ్మిరెడ్డి, గిరిజన సంఘం నాయకులు రాముడు, గోపిరాజు పాల్గొన్నారు.

ఆందోళనకు కార్యాచరణ
సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

రాష్ట్ర వైద్య శాఖ మంత్రి ఎ.కొండూరు మండలం పర్యటించి కిడ్నీ రోగులను ఆదుకుంటామని చెప్పి వెళ్ళిన మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో గిరిజన, దళితులను ఐక్యం చేసి ఏ. కొండూరు మండలంలో కిడ్నీ రోగుల సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఆందోళనకు కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు పానెం ఆనందరావు, ఆళ్ల అమ్మిరెడ్డి, గిరిజన సంఘం నాయకులు రాముడు, గోపిరాజు, కుమార్ పాల్గొన్నారు

తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

రూ.354.25 కోట్లు ఖర్చు సవరణ అంచనా రూ.1389.24 కోట్లు, మిగులు అంచనా రూ.140.88 కోట్లుగా చూపించారు. 2022-23 ఆర్థిక సంవత్సరపు ప్రారంభ నిల్వ రూ.165.51 కోట్లు కాగా, ఆదాయపు సవరణ అంచనా. రూ.665.35 కోట్లు, ఖర్చు సవరణ అంచనా రూ.654.98 కోట్లు, మిగులు అంచనా రూ.175.88 కోట్లుగా చూపించారు.

గ్రామాలను చుట్టేస్తున్న డ్రోన్లు

అధికారులు ప్రణాళికలు రూపొందించారు.


మే నెలాఖరుకు అన్ని గ్రామాలకు ఓఆర్‌ఐలు


డ్రోన్ ఫ్లయింగ్ సమయంలో తీసిన చాయా చిత్రాల ఆధారంగానే ఓఆర్‌ఐలను రూపొందిస్తారు. 414 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ పూర్తయినా 169 గ్రామాలకు మాత్రమే ఓఆర్‌ఐలు తయారయ్యాయి. మరో 278 గ్రామాలకు తయారు చేయాల్సి ఉంది, మే నెలాఖరుకు మిగిలిన అన్ని గ్రామాలకు ఓఆర్‌ఐలు సిద్ధం చేయడానికి జిల్లా సర్వేశాఖ కసరత్తు చేస్తోంది.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లావ్యాప్తంగా బుధవారంనాడు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **గుడివాడ :** టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుత్తా చంటి, చల్ల గుళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, నిమ్మగడ్డ సత్యసాయి, షక్ ఇబ్రహీం, రాధాకృష్ణ, జంగం రాజు, కైలే సుబ్బారావు, రామశాస్త్రులు, కంచనపల్లి సుబ్రహ్మణ్యం, అందుగుల ఏసుపాదం, జోన్స్, మెరుగు మోజేష్,మరియకుమారి సూరపనేని రాజ, అడుసుమిల్లి లక్ష్మణరావు, బొంబాయి శ్రీను,లింగం చిట్టిబాబు పాల్గొన్నారు. **చల్లపల్లి :** మండలం పరిధిలోని లక్ష్మీపురం, పాగోలులో వేడుకలు జరిగాయి. మండల టిడిపి అధ్యక్షులు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మచిలీపట్నం పార్లమెంట్లో నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి చల్లపల్లిగ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చంద్ర వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు కొడాలి స్వప్న, మాలంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


గుడివాడలో


ఉంగుటూరులో

గన్నవరం (ఉంగుటూరు) : మండల కేంద్రమైన ఉంగుటూరులో టిడిపి మండల అధ్యక్షులు ఆరుమళ్ళ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్లమెంటరీ కార్యదర్శి కొండేటి వెంకటేశ్వరరావు, పార్లమెంటరీ రైతు నాయకులు దుడ్ల కుమార్, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి పాతూరి రాజకుమార్ , ఎస్సీ సెల్ నాయకులు ఇందుపల్లి ప్రకాష్, మానికొండ గ్రామ కమిటీ సభ్యుడు షేక్ దాదా , నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు కంపసాటి కొండలరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆళ్ళ అనుక్ , పార్లమెంటరీ మహిళా లక్ష్మీ, వీరమాచినేని బుజ్జి భూపతి మాదాల శీను వెంకటేశ్వరరావు,గోవాడ రాజేష్ ,మండల లక్ష్మీ,గరిమెళ్ళ నరేంద్ర పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** మండలంలోని గరికపర్రులో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, గూడపాటి గిరిబాబు, నక్కలపూడి మురళి, ఎస్.వి.కృష్ణారావు పాల్గొన్నారు. **కోడూరు :** కోడూరు ప్రధాన సెంటర్; గొల్లపాలెం రోడ్డులో ఎన్టీఆర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కాగిత రామారావు, మద్దూరి కాంతారావు, దేవన బోయిన వెంకటేశ్వరరావు, బడే గాంధీ, పూతబోయిన శ్రీనివాసరావు, సుంకర లక్ష్మి, కడవకొల్లు నాంచారయ్య, బెల్లంకొండ కోటేశ్వరరావు, కొప్పనాతి సత్యనారాయణ, బడే రమణ, అప్పికట్ల రవీంద్ర, బొద్దు వెంకన్న, దావు చిన్నబాబు, కాగిత ప్రసాద్, ఉప్పాల కోటేశ్వరరావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, బెల్లంకొండ కోటేశ్వరరావు,గిరి పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు జరిగాయి. టిడిపి మండల అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు పతాకాన్ని ఆవిష్కరించారు. పరుచూరి వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, బాపూజీ, మధు, రామారావు పాల్గొన్నారు. **గన్నవరం :** టిడిపి ఆవిర్భావ వేడుకల్లో సీనియర్ నాయకులు జాస్తి శ్రీధర్, షేక్ మీరా, చప్పిడి రామచంద్రరావు, ముదుగుమూడి శివయ్య, దేవినేని సులోచన రాణి, కాసింనేని బాబురావులను సన్మానించారు. చెమట శ్రీనివాసరావు, మొరుగు వేణుగోపాలరావు, జాస్తి మురళి, బోడపాటి రవి, గూడవల్లి నాగేశ్వరరావు, గూడవల్లి నరసయ్య, ఆరుమళ్ల కష్ణారెడ్డి, ఖమ్మంపాటి బోసు, చిక్కవరపు నాగమణి, బుస్సే నాగప్రసాద్, నర్రా లక్ష్మణరావు, బాలకష్ణ పలగాని, కాట్రగడ్డ అరుణకుమారి, చిరుమామిళ్ల సూర్యం, బొప్పన హరికృష్ణ, పార్టీ కోఆర్డినేటర్ బచ్చుల సుబ్రహ్మణ్యం(బోసు) పాల్గొన్నారు. హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం రంగన్న గూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్ నివాళులర్పించారు. ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడారు. ఎంపీటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ,ఉప సర్పంచ్ బెజవాడ వెంకట కృష్ణారావు, ఎంపీసీఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కసుకుర్తి అర్జునరావు, మందపాటి రాంబాబు, కనకవల్లి యాకోబు, కాట్రు పాపారావు,కనకవల్లి శేషగిరి రావు, కోలుసు సూరి బాబు, తలారి యోహాను, తుమ్మల వెంకటేశ్వర రావు, కొలుసు గంగాజలం, కసుకుర్తి కష్ణ కిషోర్, మొవ్వ పూర్ణ చంద్ర రావు,లావు సుబ్బారావు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక టిడిపి కార్యాలయం నుండి ప్రదాన రాహదారుల మీదుగా ఎన్‌టిఆర్ స్టేడియం వరకు రావి వెంకటేశ్వరావు అదేశాల మేరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి పట్టణా, రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ మాట్లాడారు. టిడిపి నాయకులు గోవాడ శివ, గోకవరపు సునీల్, పంద్రాజు సాంబశివరావు, శొంఠి రామకృష్ణ, యలమంచిలి సతీష్, షేక్ జానీ షరీఫ్, యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మీ, వేమూరి సుజాత, మదాల సునీత, కంచర్ల సుధాకర్, దారపురెడ్డి మణేశ్వరరావు, పాల్గొన్నారు. **అవనిగడ్డ :** టిడిపి పార్టీ కార్యాలయం వద్ద వేడుకలను నిర్వహించారు. సీనియర్ నాయకులు విశ్వనాథపల్లి పాప, మెగా వత్తు గోపి, మండలి రామ్మోహనరావు, చందు గాంధీలను సత్కరించారు. పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, కర్ర సుధాకర్, బండే నాగ వెంకట కనకదుర్గ, ఘంటసాల రాజమోహనరావు, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, షేక్ బాబావాలి, మొగల్ మురాద్ బేగ్, బర్మా శ్రీనివాసరావు పాల్గొన్నారు. **మొవ్వ :** టిడిపి మచిలీపట్నం పార్లమెంట్ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు రామలింగేశ్వర రావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్ పాల్గొన్నారు.

5న 'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

కలెక్టరేట్ (కృష్ణా) : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 5 చలో ఢిల్లీ జయప్రదం చేయాలని సిఐటియు కష్ణా జిల్లా అధ్యక్షులు చౌటపల్లి రవి, ప్రధాన కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం స్థానిక సిఐటియు


వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్యాలయంలోగోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చౌటపల్లి రవి, మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకి రూ.26 వేలు ఇవ్వాలనీ, కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలనీ కోరారు. రైతు సంఘం జిల్లా నాయకులు వాకా రామచంద్రరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలి నాయుడు, జిల్లా కోశాధికారి బి సుబ్రహ్మణ్యం, సిఐటియు పట్టణ కార్యదర్శి సిహెచ్ జై రావు తదితరులు పాల్గొన్నారు.

షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

అవనిగడ్డ : శ్రీరామనవమి సందర్భంగా అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి, హైదరాబాద్‌కు చెందిన సాయి చరణ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నియోజకవర్గస్థాయి ఓపెన్ షటిల్ గవర్నమెంట్‌ను బుధవారం సాయంత్రం గాంధీ క్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు ప్రారంభించారు. రెండు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎంఎల్‌ఎ కైలే

పెదపారుపూడి : ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు గురించి కైలే అనిల్‌కుమార్ తెలుసుకున్నారు. పెండింగ్ సమస్యల గురించి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎస్టీ విభాగానికి చెందిన వారు ఇళ్ల పట్టాలు, డ్రెయినేజీ సమస్యలను ప్రస్తావించారు. సంబంధిత అధికారులతో ఆయన వెంటనే మాట్లాడి ఆయా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



గోగం సురేష్, సర్పంచి సప్పిడి సమీరా, పిఎసిఎస్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు, మండల బీసీ అధ్యక్షుడు జాజుల నాగరాజు, నాలి రఘు, ఎంపీడీవో ఈ సీతామహాలక్ష్మి, తహశీల్దార్ వి నాగభూషణం, వైస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, వెలగల పద్మ, జాజుల శ్రీనివాసరావు, చదలవాడ పద్మజ, నాగదేష్, స్టాలిన్, జోసెఫ్ రాజ్ కుమార్, సర్పంచులు గోళ్ళ సోమేశ్వరరావు, ప్రత్తిపాటి అశ్వర్ధన్ రావు, జూపల్లి వెంకటరావు, పాతూరి రమేష్, ఆయా శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

లంకమ్మ జాతర పోస్టర్ల ఆవిష్కరణ

అవనిగడ్డ : అవనిగడ్డలోని శ్రీలంకమ్మ అమ్మవారి జాతర ఏప్రిల్ 5వ తేదీన నిర్వహించనున్నారు. దీనితో బుధవారం వైసిపి పార్టీ కార్యాలయం వద్ద జాతర మహోత్సవ పోస్టర్లు, కరపత్రాలను శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సీతారామయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 5న అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం జరుగుతుందని పర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 1.15 గంటలకు అమ్మవారిని గ్రామోత్సవానికి బయటకు తీస్తామన్నారు. ఆ రోజు నుంచి ఐదో తేదీ వరకు అమ్మవారు గ్రామోత్సవం నిర్వహిస్తారని వివరించారు. రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ కడవకొల్లు నరసింహారావు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ గ్రామ సచివాలయాల కన్వీనర్ మద్ది వెంకటనారాయణ, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కొల్లాల మధుసూదన్‌రావు, ఆలయ కమిటీ ఛైర్మన్ అన్నపురెడ్డి రామదాసు, ఆలయ కార్య నిర్వహణ అధికారి పామర్తి సీతారామయ్య, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రమేష్‌బాబు

కూలీలకు ఉపాధి కల్పించాలి

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - గుడివాడ

వ్యవసాయ రంగంలో యాంత్రీకరణతో నానాటికీ పనులు తగ్గిపోతున్నందున కూలీలకు ఉపాధి కల్పించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుడివాడలోని సంఘ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా రెండోరోజు శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు ఎక్కువగా ఉన్నారన్నారు. కానీ నేడు ఆక్వా కల్చర్ వచ్చి కూలీలకు పనిలేక గ్రామాలు గ్రామాలు ఖాళీ అయి వలసలు పోతున్నారన్నారు. అసైన్మెంట్ చట్టాన్ని ఉల్లంఘించి వైసిపి, టిడిపి నాయకులు గ్రామాలన్నీ చెరువులు తవ్వుతున్నారన్నారు. దీనివల్ల గుడివాడ ప్రాంతంలో 25వేల ఎకరాలు ఆక్రమణల చేతుల్లో ఉన్నాయన్నారు. దీనివల్ల ఉపాధి పనులు కూడా లేకుండా పోతున్నాయన్నారు. మోడీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఏప్రిల్ 5న ఢిల్లీలో లక్ష మందితో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల రాజేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధి సాధించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

రాష్ట్రప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని మహిళలు స్వయంగా ఉపాధి సాధించాలని తోట్లవల్లూరు ఎంపీడీవో



యూనిట్లు పంపిణీచేస్తున్న ఎంపిడిఒ

టి.స్వర్ణలత కోరారు. ఐకెపి ఏపిఎం జి.కృష్ణంరాజు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఒక్కొక్క యూనిట్‌కు రూ.3970లు చొప్పున మొత్తం 55 యూనిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజమణి, తహశీల్దార్ కట్టా వెంకట శివయ్య, ఈడ్పుగంటి రంగారావు, వెలుగు సీసీలు, వివోఏలు, పెరటికోళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు. యూనిట్‌కు 11 కోళ్లు, రూ.1000 విలువైన కోళ్ల మేత అందజేశారు.

త్వరలోనే చింతలమడ బాధితులకు పరిహారం

ప్రజాశక్తి-కోడూరు

చింతలమడ బాధిత దళితుల కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడి మృతుల కుటుంబాలకు రూ.3 లక్షలు, ప్రమాద బాధితులకు రూ.50 వేలు చొప్పున ఆర్థిక సహాయం త్వరలోనే అందజేస్తామని వైసిపి ఎస్సీ సెల్ కన్వీనర్ వెన్న ప్రసాద్ వెల్లడించారు. బుధవారం కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుకు దళితులంటే చిన్న చూపని పేర్కొన్నారు. వారిని పట్టించుకోవడంలేదంటూ కొంతమంది కావాలనే ఆరోపణలు చేస్తుండటం సరికాదన్నారు. సింహాద్రి రమేష్ బాబు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలు క్రమంగా



మాట్లాడుతునన వెన్న ప్రసాద్

అమలయ్యేలా చూశారన్నారు. చల్లపల్లి మండలం చింతలమడ గ్రామం బాధితుల కోసం ప్రత్యేక చొరవ తీసుకుని వారికి న్యాయం జరిగేలా కృషిచేశారన్నారు. బాధిత కుటుంబాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే వారికి చెక్ రూపంలో ఆ నగదు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉల్లిపాలెం ఉపసర్పంచ్ ఆరె కిరణ్, కోడూరు సచివాలయం-1 కన్వీనర్ పరసాబత్తిన యాకోబు, బత్తుల కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: 51వ డివిజన్ కెబిఎన్ కళాశాల ఎదురు నిర్మించిన రెండు సచివాలయాలను బుధవారం ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ అమరావతి పేరుతో విజయవాడ ప్రజలను మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని విజయవాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు-2 పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులు, మిని అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సిడిపివో జి. మంగమ్మ ప్రకటనలో తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త, మిని అంగన్‌వాడీ పోస్టులకు 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణం పొందిన స్థానికంగా వివాహిత రాలై ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు కులధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డులను సరఖాస్తు ఫారంతో జత చేసి ఏప్రిల్ 4వ తేది సాయంత్రం 5 గంటలలోపు కానూరులోని సిడిపివో కార్యాలయం వ్యక్తిగతంగా అందజేయాలని తెలిపారు.

నీటి మీటర్లు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలకు భారమైన నీటి మీటర్లను తొలగించాలని కోరుతూ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని మధురానగర్ రామాలయం వీధిలోని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మల్లాది విష్ణుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. గడప గడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మధురానగర్ పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే విష్ణుకు స్థానిక ప్రజలు నీటి మీటర్లను వ్యతిరేకిస్తూ మాట్లాడారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో బిగించిన నీటి మీటర్లను తొలగించడంతో పాటు కొత్త వాటిని ఏర్పాటు చేయవద్దని స్థానికులు ఎమ్మెల్యేను కోరారు. మధురానగర్ పసుపుతోటలోని ఇళ్లకు విఎంసిలోని అధికారులు నీటి మీటర్లు బిగించారని, ప్రస్తుతం ఇందిరా కాలనీలో నీటి మీటర్లు పెట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఇంటి పన్ను విఫరీతంగా పెంచారని, వీటితో పాటు విద్యుత్ ట్రూఆఫ్ చార్జీల పేరుతో వినియోగదారులపై ఎక్కువ భారం పడిందన్నారు. చెత్త పన్ను వసూలు చేస్తున్నారన్నారు. అంతేగాక నీటి చార్జీలు ప్రతి ఏటా ఏడు శాతం పెరుగుతున్నాయన్నారు. ఇవి చాలవన్నట్లుగా నీటి మీటర్లు బిగించి నీటితో వ్యాపారం చేయడానికి విజయవాడ నగరపాలక సంస్థ సిద్ధమయిందని, ఇటువంటి భారాన్ని భరించే పరిస్థితుల్లో ఈ ప్రాంత ప్రజలు లేరని, తక్షణం నీటి మీటర్ల వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. లేనట్లయితే ప్రజలందరూ కలిసి ఐక్యంగా ఉద్యమించాల్సి వస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్‌తో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

'బోయ, వాల్మీకీలను ఎస్‌టిల్లో చేర్చొద్దు'

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: బోయ వాల్మీకి కులాలను ఎస్‌టి జాబితాలో కలపాలని చేసిన తీర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు వాబయోగి అన్నారు. బుధవారం నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు అభివృద్ధి చెందిన గిరిజనేతర బోయ, వాల్మీకి ,శ్రీకాకుళం జిల్లాలో ఉన్న నకిలీ బెంతు ఒరియా కులాలను ఎస్‌టి జాబితాలో కలపడం వలన నేటికీ ఉద్యోగ ఉపాధి లేకుండా ఆదివాసీ విద్యార్థులు కూలిబాట పడుతున్నారన్నారు. 50 లక్షల జనాభాతో కూడిన బోయ వాల్మీకిలను ఎస్‌టి జాబితాలో చేరిస్తే ఆదివాసీలు తీవ్రంగా నష్ట పోతారన్నారు. ఈనెల 31వ తేదీన తలపెట్టిన ఆదివాసీ మన్యం బంద్‌కు పార్టీలకు అతీతంగా ఆదివాసీలు, ఉద్యోగులు , విద్యార్థులు, రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ సంఘం సభ్యులు జన్ని,నీలయ్య, కొత్తూరు కిరణ్, పెద్దింటి ప్రకాష్,మధు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు : కలెక్టర్




మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఏప్రిల్ 3వ నుండి ఎన్‌టిఆర్ జిల్లాలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు 154 కేంద్రాల ద్వారా 30,134 మంది విద్యార్థులు హాజరుకానున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. బుధవారం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే వారిలో 15,530 మంది బాలురు, 14,604 మంది బాలికలు ఉన్నారన్నారు. 27,329 మంది రెగ్యులర్ విద్యార్థులు, 2,805 మంది ప్రైవేటు విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలను భద్రపరిచేందుకు 35 పోలీస్‌స్టేషన్లను స్టోరేజ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు అదనపు డిపార్టిమెంట్ అధికారులను, ఐదు ఫ్లైయింగ్ స్కాడ్‌లను, సి కేటగిరి కేంద్రాలకు 14 మంది రూట్ ఆఫీసర్లను, అదనంగా మరో 12 మంది రూట్ ఆఫీసర్లను ఎ, బి కేంద్రాలకు నియమించామన్నారు. 12 మంది అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను, 1,354 ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 19 నుండి 26వ తేదీ వరకు స్పాట్ వాల్యేషన్ నిర్వహించేందుకు బిషప్ అజరయ్య పాఠశాలను గుర్తించామని తెలిపారు. పరీక్షల కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలో ఉంటుందన్నారు. ప్రశ్నపత్రాలను పరీక్ష కేంద్రాలకు చేరవేసేందుకు 12 క్లోజుడ్ కంటైనర్ వాహనాలను సిద్ధం చేశామన్నారు. పరీక్షల కేంద్రాలకు విద్యార్థులు చేరుకునే విధంగా ఆయా సమయాల్లో అదనపు బస్సులను ఏర్పాటు చేశామని, హాల్‌టిక్కెట్ కలిగిన విద్యార్థులను ఉచిత ప్రయాణానికి అనుమతిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సివి రేణుక పాల్గొన్నారు.

సహస్రచండీ యాగానికి సహకరిస్తాం : గజల్

ప్రజాశక్తి-భవానీపురం

శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో జరగనున్న సహస్ర చండీ యాగంకి అన్ని రకాలుగా సహకారాన్ని అందిస్తానని గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. బుధవారం అమ్మవారిని దర్శించుకున్న ఆయనకు పీఠాధిపతి శ్రీ కరుమారి దాసు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శాలువా కప్పి సత్కరించి, అమ్మవారి జ్ఞాపికను ఆయనకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ, సీనియర్ సబ్‌ఎడిటర్ సిహెచ్ రాఘవేంద్రశేఖర్, శక్తిపీఠం ట్రస్ట్ కోశాధికారి జ్ఞానేశ్వర్, బత్తిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీనివాస్‌ను శాలువాకప్పి సత్కరిస్తున్న దాసు



నేడు నగరాల సీతారామస్వామి కల్యాణోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 30వ తేదీన కొత్తపేటలోని శ్రీ నగరాల సీతారామ స్వామి వారి దేవస్థానంలో శ్రీ సీతారామ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం రామాలయం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. 31వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పాతబస్తీ కొత్తపేట నగర వీధుల్లో రథోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు. శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ రెండో తేదీన వేలాది మందికి అన్నప్రసాద వితరణ, అదేరోజు సాయంత్రం స్వామివారి పవళింపు సేవ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, ఉపాధ్యక్షులు మరుపిళ్ల సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరగంజి భాస్కరరావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, బంక హనుమంతరావు, తమ్మిన సూర్యకుమారి, పనుకు రమ, ఈది ఎల్లా రాజారావు, పోతిన వెంకట ధర్మారావు, భోగవల్లి శ్రీధర్, పిల్లా విజయ్‌కుమార్, కామందుల నరసింహారావు, చొక్కర దుర్గాప్రసాద్, గూడేల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.

దేశంలోనే ఐదో పెద్ద డిసిసిబిగా కెడిసిసి గుర్తింపు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు (కెడిసిసి) 42 శాతం వ్యాపారాభివృద్ధితో 10,150 కోట్ల వ్యాపారాన్ని దాటి దేశంలోనే 5వ అతి పెద్ద డిసీసీబీగా గుర్తింపు పొందిందని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని ఎంబి భవన్‌లో బ్యాంకు సహకార సంఘాల సభ్యులతో సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ గడచిన 20 నెలల కాలంలో 172 సహకార సంఘాలకు నూతన భవనాలకు, మౌళిక వసతులకు సుమారు 42 కోట్ల ఋణాలు, 2.38 కోట్ల గ్రాంటును మంజూరుచేసినట్లు తెలిపారు. సంఘాలలో రైతుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టామని వాటిలో లముఖ్యంగా సంఘ రైతు మరణిస్తే మట్టి ఖర్చుల కింద రు. 10వేలు, ఆరైతు కేవలం 150లు కడితే కెడీసీసీ సంఘం మరొక రు. 225లు వేసుకుని ఒక లక్ష భీమా చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే లక్షలోపు పంట ఋణం తీసుకుని మరణించిన రైతుకు వడ్డీ మాఫీ, ఎసైన్డ్ భూములు ఉన్న రైతులకు లక్ష వరకు పంట ఋణం, అందించనున్నట్లు తెలిపారు. అలాగే ప్లాన్ అప్రూవల్ లేని ఇళ్లకు సహకార గృహశ్రీ మిత్రం పథకం కింద రు. 5 లక్షల వరకు రుణ సదుపాయం ఇవ్వనున్నట్లు తెలిపారు. జగనన్న శాశ్వత గృహ హక్కు పథకం కింద సమకూరిన ఇంటికి పట్టణాలలో లక్ష వరకు గ్రామాలలో 50వేల వరకు రుణ సదుపాయం ఇస్తున్నామన్నారు. సహకార సంఘాల అధ్యక్షులకు రు. 3 లక్షల వరకు ఆరోగ్య భీమా సౌకర్యం, సహకార సంఘాల బలోపేతం కోసం నాబార్డు నిర్ణయించిన పెంట్రోల్ బంకులు వెయిగ్ బ్రిడ్జీలు, గోడౌన్ వ్యాపారాలకు చేయూత ఇస్తున్నామన్నారు. ఈమహాసభలో 100 శాతం ఋణ వసూలు చేసిన ఆరు సహకార సంఘాల అధ్యక్షులుకు, కార్యదర్శిలకు మెమోంటోలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కెడీసీసీబీ డైరెక్టర్లు పడమట సుజాత, భూక్యారాణి, ఎన్.కె.ఎస్.ప్రకాష్ రావు, కొమ్మినేని రవిశంకర్, గుడిదేశి పెద వెంకయ్య, గుమ్మడపు రవీంద్ర రాణా, సీఈవో శ్యామ్ మనోహర్, ఆప్కాబ్ జీఎం పి.ఎస్.మణి, సహకార సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగేశ్వరరావు



దుర్గగుడి హుండీల ఆదాయం రూ.2.14 కోట్లు

ప్రజాశక్తి-వన్‌టౌన్: దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తులో బుధవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. 16 రోజులకు సంబంధించి హుండీలను లెక్కించగా నగదు రూ.2,14,56,317, బంగారం 615 గ్రాములు, వెండి 3.685 కిలోలు, ఆన్‌లైన్ ఈ-హుండీ ద్వారా రూ.2,62,108 యాత్రికులు సమర్పించారు. హుండీల లెక్కింపును ఆలయ పాలకమండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవికష్ణ, చింకా శ్రీనివాసరావు, తోట్టడి వేదకుమారి పర్యవేక్షించారు. దుర్గమ్మను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషశ్రీ చరణ్ శ్రీ బుధవారం దర్శించుకున్నారు. దర్శనం అనంతరం వేదపండితులు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

అమెజాన్ యాక్సిలరేటర్ స్టార్టప్ సెల్లింగ్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రొఫైల్ స్టార్టప్ యాక్సిలరేటర్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్, నరేంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులకు అత్యుత్తమ బ్రాండ్‌లను అందించేందుకు ఈ సేల్‌ను ప్రారంభించామన్నారు. అమెజాన్ యాక్సిలరేటర్ ప్రొఫైల్ సీజన్ 3లో భాగంగా స్టార్టప్ కంపెనీలకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు.



గంపలగూడెంలో సీతారాముల బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గంపలగూడెం: మండల కేంద్రమైన గంపలగూడెం రామాలయం వద్ద సీతారాముల బ్రహ్మోత్సవాలు మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా పురోహితులు శ్రీధర్ ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం రాత్రి 7 గంటలకు సీతారాముల విగ్రహాలు ఎదుర్కోలు ఉత్సవం జరిగింది.

ప్రాథమిక పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి-గంపలగూడెం: మండలంలోని సత్యాలపాడు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను బుధవారం స్థానిక ఎంఈఓ డి.సోమశేఖర్ నాయక్ సాధారణ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల ప్రతిభ ,లెసన్ ప్లాన్, ఉపాధ్యాయుల పనితీరు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి చెందారు. విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధగా ఉండాలని హెచ్ ఎం కోట శ్రీనివాసరావుకు నాయక్ తెలిపారు.